
# సమాంతర రేఖలు

**మధిర భానుమూర్తి**




'రాజ్యాన్ని మొగుడు వదిలేశాట్ట — విన్నావా?'...అని అడిగింది అత్తయ్య.

'ఉహు! రాజ్యమే మొగుణ్ణి వదిలేసిందట...' ఇది మామయ్య వ్యాఖ్య.

అత్తయ్య ఆడదాన్ని, మామయ్య మగవాణ్ణి సమర్థించటానికి ప్రయత్నిస్తున్నట్టు కనిపించింది. ఏది ఏమైనా ఒకటి మాత్రం నిజం! రాజ్యం, ఆమె భర్త రమణారావు ఇప్పుడు భార్యాభర్తలుగా ఉండటం లేదన్న మాట!... అదే అడిగాను అత్తయ్యనూ మామయ్యనూ. వాళ్ళకీ వివరాలేమీ తెలియవన్నారు.

సవివరంగా తెలియకపోయినా ఆ వార్త నన్ను బాగా కదిలించిందనే చెప్పాలి! ఎందుకంటే వాళ్ళ పెళ్ళి విషయంలో నా ప్రమేయమూ కొంత ఉంది. నా ప్రమేయం లేకపోతే వాళ్ళు పెళ్ళి చేసుకునేవారా? కాదా? అన్నది ఇప్పుడు ప్రశ్న కాదు. ఆ మాటకు వస్తే ఎవరి ప్రమేయమూ లేకపోయినా వాళ్ళ పెళ్ళి తప్పకుండా జరిగే ఉండేది! వాళ్ళ స్వభావాలే అలాంటివి.

నాకు మాత్రం ఆ వార్త వినగానే అనేక విధమైన ఆందోళన కలిగింది. అసలిది నిజమా? కాదా? అన్న సంశయమూ కలిగింది.

వాళ్ళిద్దరూ ఒకరి నొకరు ఎంతగా వాంఛించారో, ఒకరి కోసం ఒకరు ఎంతగా వెంపర లాడారో తెలిసిన వాళ్ళకి ఈ వార్త ఒక పట్టాన నమ్మరానిదే!

వాళ్ళ పెళ్ళిని ఎవరూ ప్రోత్సహించలేదు. రాజ్యం తన కోడలు కావటానికి రమణారావు తండ్రి సుతరామూ ఒప్పుకోలేదు. దానికి కారణం ఇదమిత్థమని ఆయనే చెప్పలేక పోయాడు. కులం, శాఖ ... ... ఇలాంటి వేమీ కాదు ఆయన అభ్యంతరాలు, రాజ్యం అంటే అదొక రకమైన అయిష్టత — అంతే! నిజానికి అదొకరకమైన 'ఎలర్జీ'. కారణం పైకి చెప్పలేని బలహీనతేనా కావచ్చు; లేకపోతే నిష్కారణంగానే అందరికీ కొందరిని చూచినప్పుడు కలిగే అయిష్టతేనా కావచ్చు. రాజ్యం చదువుకున్నది కావటం ఆయనకు ప్రతిబంధకంగా తోచిందా? కుండ పగలగొట్టినట్టు నిర్మొగమాటంగా ముఖంమీద చెప్పే రాజ్యం తీరు ఆయనకు నచ్చలేదా? ఈపిల్లే గనక కోడలైతే తన చెప్పు చేతలో ఉండదనే భయమా? ఏమో!...ఆయనకే తేలలేదు.

రాజ్యం తండ్రికి రమణారావుపట్ల విముఖత లేకపోయినా ఆత్మీయతమాత్రం కలగలేదు. దానికి కారణం రమణారావుకు ఆస్తి లేకపోవటంకాని, ఉద్యోగం లేకపోవటం కాని, మరే యితర ఆర్థిక సంబంధమైన అభ్యంతరం కాని కాదు. తన కుమార్తెపట్ల విముఖతను స్పష్టంగా వ్యక్తం చేసిన వ్యక్తి కొడుక్కి పిల్లనివ్వటం ఇష్టంలేదాయనకు. మనసులో ఒక అభిప్రాయం కలిగాక మార్చుకునే తత్వం కాదాయనది.

ఆ పోలికేవచ్చి ఉండాలి! రాజ్యంకూడా అలాగే తయారైంది. రమణారావుని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకోగానే తండ్రికి చెప్పిందామాట. ఆయన వద్దన్నకొద్దీ ఆమెను చేసుకోవాలన్న కోరిక తీవ్రతరమైంది. 'పెద్దవాణ్ణి, నిన్ను కన్నవాణ్ణి, నామాట వినవా?' అని తండ్రి అడిగినప్పుడు 'చిన్నదాన్ని—నా మనస్సు వినిపించుకోనవు' అని అడిగిందామె. మింగనూ లేక కక్కనూ లేక పచ్చి వెలక్కాయ గొంతుకకు అడ్డుపడి కొట్టుమిట్టాడి పోయాడా తండ్రి.

అయినా ఆమె ఆయన అనుజ్ఞకోసం దేవుళ్ళాడలేదు. తండ్రిమాటను తాను ఈ ఒక్క విషయంలోనూ వినలేనని స్పష్టంగా చెప్పింది. కన్నవాళ్ళందరినీ కాదని రమణారావుని పెళ్ళి చేసుకోవాలను కున్నప్పుడు ఆమెకు అతనిమీద పరిపూర్ణమైన విశ్వాసం కలిగింది.

రమణారావు ఆ విశ్వాసాన్ని ఆమెకు కలిగించాడు. సాధారణంగా పురుషుల్లో కనిపించే లోపాలను రమణారావు ఖండించేవాడు. అది అతనిలో ఒక ఆకర్షణైంది ఆమెకు. అతడు అందరిలాంటివాడు కాదు. మనుష్యులలో మంచిని మంచిగాను, చెడుని చెడుగాను అర్థం చేసుకుని వ్యవహరించగల విజ్ఞత ఉన్నదతనికి. తనని గ్రుడ్డిగా ఆ

ధించేవాడుగాని, లోకంకోసం గౌరవించేవాడు కాని తనకు నచ్చడు. అందులో ఒక రకమైన అసహజత్వం, నటన కనిపిస్తాయి తనకి. అటువంటి నటన రమణారావులో లేదు. అతనికి కిట్టదు కూడా. తనతో మాట్లాడేటప్పుడు తనలోని లోపాలను విస్పష్టంగా ఎత్తి చూపించేవాడు. అదే తనకి ఇష్టం. అందువల్లనే ఎందరు ఎన్ని విధాల చెప్పినా వినకుండా అతడివైపుకే తను మొగ్గింది.

మరి ఇంతగా ఒకరినొకరు కోరి పెళ్లి చేసుకున్న వాళ్ళు ఇప్పుడు భార్యాభర్తలుగా లేరని వింటే ఆశ్చర్యం కలగక మానదు.

ఇద్దరూ పెళ్లిచేసుకోవాలని నిశ్చయించుకున్న తర్వాత పెద్దలకు తెలియపరిచారు. రెండువైపుల పెద్దలూ వ్యతిరేకించారు. ఏలాగైనా పెద్దవాళ్ళని ఒప్పించాలనే ప్రయత్నాలు ఇద్దరూ చెయ్యలేదు. ఎవరి పట్టుదలలు వాళ్ళవి. పిల్లలు పెద్దవాళ్ళమాట వినటం ఆచారమని పిల్లలకు చెప్పబోయానొకనాడు. 'వాళ్ళనే మా ముచ్చట తీర్చమనండి!' అన్నారు ఇద్దరూను.

'నాకు రాజ్యాన్నే పెళ్ళాడాలని ఉంది! ఆమెకూడా నన్నే చేసుకుంటానంటోంది! ఇందులో అడ్డుపడవలసినదేముంది చెప్పండి?' అని రమణారావు అడిగినప్పుడు నేను ఏమీ చెప్పలేకపోయాను.

పిల్లల తరపున ఉభయుల తల్లిదండ్రుల తోనూ నేను మాట్లాడాను. చెప్పుకోదగినంతగా అభ్యంతరమేమీ లేనప్పుడు పంతాలు వదిలిపెట్టి పిల్లల్ని ఏకంచేస్తే బాగుంటుందని నేను అంటే 'పంతాలు వాళ్ళూ వదలొచ్చునుగా!...' అన్నారు రెండు కుటుంబాల పెద్దలూ.

తమ అనుమతి లేనిదే ఈ పెళ్ళి ఎలాగూ జరగదనే ధైర్యంతో ఉండిపోయారు పెద్దలు. తామొక నిర్ణయానికి వచ్చాక ఎవరి అనుమతీ తమ్మకు అవసరం లేదని పిల్లల నిర్ణయం. అందునా ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. స్వతంత్రంగా బ్రతకగల స్తోమతు కలిగింది. పెళ్ళి ఖర్చులకి కూడా పెద్దవాళ్ళని ఏమీ అడగలేదు. ముహూర్తం పెట్టించుకుని నాకు తెలియపరిచారు.

'...పెళ్ళి చేసుకోవటం మీకు అభ్యంతరం లేదనుకుంటాను...పెళ్ళి 'ఫలానా' — నిశ్చయించుకున్నాం. మీకు అభ్యం

# సమాంతర రేఖలు

తరం లేకపోతే తప్పకుండా రండి! పెద్దవారు మీరైనా వస్తే బాగుంటుంది. రావాలంటే నిర్బంధం లేదనుకోండి! మీరు వస్తారని మాకొక నమ్మకం!...' అన్నాడు రమణారావు.

'మరి మీ తల్లిదండ్రులకి తెలియబరిచారా?...' అనడిగాన్నేను.

ఈ ప్రశ్నకు రాజ్యం చెప్పింది జవాబు: 'లేదండి! ఏకంగా పెళ్ళయిపోయాక తెలియపరుస్తాము. అలాగని దొంగతనంగా పెళ్ళాడాలనుకుంటున్నామనుకోకండి! మాకు అటువంటి అభిప్రాయమూ లేదు; అవసరమూ లేదు. వాళ్లకి ముందుగా తెలియపరిస్తే వాళ్ళు వచ్చి మా పెళ్ళి ఆపుతారన్న భయం అంతకన్నా లేదు. కాని సంతోషంగా జరగవలసిన పెళ్ళి సమయంలో వాళ్ళు వచ్చి వాళ్ళ అయిష్టతను వ్యక్తం చెయ్యటం, వీలైతే పెళ్ళి ఆపాలని ప్రయత్నించటం, నలుగురూ పోగై ఇదంతా చూడటం అనవసరమని మా అభిప్రాయం. అంత మాత్రంచేత ఈ పెళ్ళి ఆగుతుందని కాదనుకోండి! ఆ మాటకు వస్తే ఎవరెన్ని విధాల ప్రయత్నించినా ఈ పెళ్ళి ఆపటం జరగదు. అయినా ఆ సమయంలో ఇవన్నీ జరగటం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. అందుకనే మిమ్మల్ని పిలుస్తున్నాం! మీరైతే ఇటువంటి గొడవలుండవు కదా అని ... పెళ్ళయిపోయాక అంటారూ— తిన్నగా మా తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి చెప్తాం! వాళ్లు అంగీకరిస్తే అక్కడే ఉంటాం! కాదంటే మా బ్రతుకులు మేం బ్రతుకుతాం! ఎలాగైనా బాధ లేదు...' అందామె.

వాళ్ళ దృఢ నిశ్చయాన్ని చూస్తే ఆశ్చర్యం వేసింది. ఎవరూ లేకపోయినా వాళ్ళు పెళ్లి చేసుకోదలుచుకున్నారు. నా మీద ఒకరకమైన నమ్మకంతో నన్ను పిలిచారు. వెళ్ళటం నా విధి అనిపించింది. అందుకనే నేను వెళ్ళాను.

చాలా నిరాడంబరంగా జరిగిపోయింది. వాళ్ళ పెళ్ళి. కొద్దిమంది మిత్రులు, వాళ్ళ ఆఫీసులో పనిచేసేవాళ్ళు వచ్చారు. పెళ్ళి అయాక అన్న ప్రకారం ముందుగా వాళ్ళ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి నమస్కరించారు.

'నాకే పెళ్లి ఇష్టంలేదని నీకు ముందే చెప్పాను— అయినా చేసుకున్నావు. నాతో నీకేం పని? మీరు వెళ్లి మీ యిష్టం వచ్చినట్టు సుఖంగా ఉండొచ్చు!...' అన్నాడు రమణారావు తండ్రి.

'నీకు కావలసిన మొగుణ్ణి నువ్వే ఎన్నుకున్నావు. నీ పెళ్లి నువ్వే చేసుకున్నావు. ఇంక మీ సంసారం మీరే చక్కబెట్టుకోగలరు! నేను చెయ్యవలసినది, చెయ్యగలిగింది ఏముంది?...' అన్నాడు రాజ్యం తండ్రి.

'ఇప్పుడు మేం మీ సహాయాన్నపేక్షించి రాలేదు. పెద్దవాళ్ళు గనక తెలియపరచటం మా విధి అని వచ్చాం! మావల్ల ఎవరికీ ఏవిధమైన ఇబ్బందీ రానివ్వం!...' అని రమణారావుతోసహా చరచరా బయటకు నడిచి వెళ్లిపోయింది రాజ్యం. తల్లి, పిల్లలు మాట్లాడకుండా నిశ్చేష్టులై అలా చూస్తూ ఉండిపోయారు.

ఒక చిన్నవాటా అద్దెకు తీసుకుని అందులో మకాం పెట్టారు. క్రొత్త సంసారానికి కావలసినవన్నీ వాళ్లే నెమ్మది నెమ్మదిగా సమకూర్చుకున్నారు. కాలక్షేపం బాగానే చేస్తున్నారు.


ఇద్దరూ సంపాదన పరులు కావటం వల్లా, ఇద్దరూ ఒకే ఆఫీసులో పనిచేస్తుండటం వల్లనూ వాళ్ళిద్దరూ ఏ చీకూ చింత లేకుండా కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

ఆ తరువాత నేనొకసారి వాళ్ళ యింటికి వెళ్లటం తటస్థపడింది. అప్పుడు వాళ్ళ కాపరం చూస్తే నాకు ముచ్చటయింది. మామూలుగా భార్యా భర్తలకు మధ్య వచ్చే చిన్న చిన్న తగాయిదాలు కూడా వాళ్ళకున్నట్టు కనిపించలేదు. ప్రేమ వివాహాలు చేసుకున్న వాళ్ళల్లో మామూలుగా కనిపించే 'నేను నీకోసం ఎంతో త్యాగం చేశాను!' అనే ధోరణి కూడా ఈ యిద్దరిలోనూ కనిపించలేదు.

ఇదంతా కళ్ళారా చూసి ఉన్న వాణ్ణి కావటం మూలాన ఇప్పుడు రాజ్యం రమణారావుని వదిలేసిందన్నా, రమణారావు రాజ్యాన్ని వదిలేశాడన్నా నమ్మశక్యం కాని వార్త అయింది నాకు.

ఇంటికి వచ్చి మా ఆవిడకేమైనా తెలుసునేమోనని అడిగాను. తాను చూచాయగా ఈ వార్త విన్నట్టూ, అంతకంటె వివరాలేమీ తనకూ తెలవ్వని చెప్పింది. అయితే

ఈలోక విషయం మాత్రం చెప్పింది — 'వాళ్ళిద్దరూ ఒక యింట్లోనే ఉంటున్నారట! అందుచేతనే ఈ విషయం గురించి ఇదమిత్థంగా అనుకోవటం లేదెవ్వరూ.'




# సమాంతర రేఖలు

అని.

ఇప్పుడసలే అర్థం కాలేదు. వాళ్ళు పోట్లాడుకుని విడిపోయి ఉంటే అదొక పద్ధతి. మరి యిదేమిటి? వాళ్ళు నిజంగా పేచీలు పడ్డట్టా? కాక వాళ్ళు అన్యోన్యంగా ఉంటున్నారని కిట్టని వాళ్ళు సృష్టించిన కట్టుకథా?

ఈ వార్తలోని నిజా నిజాలను తెలుసుకునే దాకా నాకు ఊరట కలగదు ఇది నిజం కాదని నాకనిపించింది. ఇది అబద్ధమని ఋజువైతే బాగుండునని నామనస్సు పదే పదే కోరుకుంది.

వాళ్ళు పనిచేస్తున్న ఆఫీసులో నన్నెరిగిన వాళ్ళు ఇద్దరు ముగ్గురున్నారు. వాళ్ళ పై ఆఫీసరు నాకు బాల్య స్నేహితుడు. మా ఆవిడ తరపువాడైన భార్గవయ్యగారు వాళ్ళుంటున్న యింటికి ప్రక్క యింట్లో ఉంటున్నారు. వీరిలో ఎవరినేనా అడిగి రాజ్యం వాళ్ళవిషయం పరస్పరంగా వాకబు చేద్దామని మొట్టమొదట్లో నా కనిపించింది. కాని తరువాత ఆలోచించగా అదంతా అనవసర మనిపించింది. పైగా ఈ ప్రయత్నాలవల్ల నిజం తెలిసే అవకాశం అంతగా లేదనిపించింది. అంతకన్న సూటిగా వాళ్ళయింటికి వెడితే నిజం అదే తెలుస్తుందని నానొక ధైర్యం. రాజ్యం రమణా రావుకూడా నన్ను అబద్ధాలు చెప్పి మోసగించరని నా నమ్మకం. ఎటువంటి నిజాన్నైనా ధైర్యంగా చెప్పగలరు వాళ్ళు. వినటానికి మనకి ధైర్యం ఉండాలి కాని చెప్పటానికి వాళ్ళకి భయముండదు. అందుకని తిన్నగా వాళ్ళయింటికే బయలుదేరి వెళ్ళాను.

నేను యింటికి వెళ్ళేసరికి ఆఫీసునుంచి ఇద్దరూ తిరిగి వచ్చేశారు. ఇద్దరూ ఇంటి దగ్గరే ఉన్నారు. ఎంతో ఆప్యాయంగా నన్ను ఆహ్వానించారు. నేనూ రమణారావు కూచుని కబుర్లు చెప్పుకుంటుండగా రాజ్యం క్షణంలో కాఫీ కలిపి తెచ్చింది. ముగ్గురం కూచుని కాస్సేపు లోకాభి రామాయణం మాట్లాడాం. నేను వాళ్ళతో మాట్లాడుతున్నానన్న మాటేగాని నా మనస్సులో ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి. నా కళ్ళు వాళ్ళయిల్లంతా నిశితంగా పరీక్షిస్తున్నాయి:

ఎడమొగాలు, పెడమొగాలు లేవు; మూతి విరుపులు, అన్యాపదేశాలు లేవు; ముటముటలాడటం లేదు ఏ ఒక్కరూ; ఇటువంటి పరిస్థితులలో మనం సాధారణంగా ఉంటుందనుకొనే ఏ ఒక్క లక్షణమూ అక్కడ కనిపించలేదు నాకు. పైగా వాళ్ళు మాట్లాడే తీరు వాళ్ళ ప్రవర్తన చూస్తే నే విన్నదంతా కట్టుకథేనన్న నమ్మకం కుదిరింది నాకు. అందుకే చెప్పుడు మాటలు వినకూడదనటంలో విజ్ఞత ఉందనిపించింది. ఇంకా నయం! తొందరపడి నేనేమీ ప్రశ్నించాను కాదు; విన్న దాన్నిగురించి ప్రశ్నించి ఉంటే చాలా చిక్కులో పడిపోయేవాణ్ణి అప్పటినుంచి నా కళ్ళనుకూడా అదుపులో పెట్టుకున్నాను. అనుమానంగా చూడటం వాళ్ళు గమనిస్తే బాగుండదు. చిలకా గోరింకల్లాగ ఉన్న వాళ్ళ కాపరాన్ని చూసి కిట్టని వాళ్ళు ఈ కథని అల్లి ఉంటారు ఈ నమ్మకం కలిగాక నాకు చాలా ఆనందంగా ఉంది. వాళ్ళిద్దరూ నాలుగు కాలాలపాటు సుఖంగా ఉండి ఆనందంగా సంసారం చేసుకుంటే నాకు తృప్తి, సంతోషమూను

ఆ పూట అక్కడ భోజనం చేస్తేనేగాని కదలనివ్వలేదు నన్ను ఇద్దరూ. భోజనాలు చేసి కూచున్నాక రాజ్యమే అంది.

'మీ కిదివరకే తెలియపరుద్దామనుకున్నాం ఇంతలోకి మీరేవచ్చారు...ఇప్పుడు మేమిద్దరం భార్యాభర్తలం కాదు...' అని

నా మీద పెద్ద పిడుగుపడ్డట్టయింది. నా చెవులని నేనే నమ్మలేకపోయాను. ఇది కలో, నిజమో తేలని స్థితి. బిత్తరపోయి వాళ్ళిద్దరి కేసి చూశాను ఇద్దరూ ఇది వరకటిలాగే ఉన్నారు. అదే ప్రశాంతత, అదే ఆప్యాయత; అదే ఆత్మవిశ్వాసం; అదే ప్రసన్నభావం.

ఏ ఒక్కరి ముఖంమీద విషాదరేఖలు గోచరించటంలేదు క్రోధమూ లేదు. 'అవునండీ! రాజ్యం చెప్పింది నిజమే!...' అని వంత పాడాడు రమణారావు.

అసంతృప్తి నీ, అసహ్యాన్నీ అతడేనా వ్యక్తపరిస్తాడనుకుంటే అదీ జరగలేదు. చాలా నిర్లిప్తంగా తమకు సంబంధించని విషయాన్ని చెప్తున్నట్టుగా చెపుతున్నారు. నా కళ్ళు, చెవులు నన్ను మోసగిస్తున్నా

శేమో నటించింది. ఏమనాలో తోచటం లేదు. ఆ నిర్ణయం వాళ్ళెందుకు తీసుకున్నారో తెలవదు. వీళ్ళేనా ఆనాడు అందరినీ ఎదిరించి పెళ్ళి చేసుకున్న వాళ్ళు? మరి ఇంతలోకే వీళ్ళ మనసు లెందుకు మారాయి? ఈనాడు వీరి మనస్థితి ఏమిటి? ఒకరి నొకరు ద్వేషించుకుంటున్నారా? ఒకరిమీద ఒకరికి గల అచంచలమైన విశ్వాసం ఏమైనట్టు? మరి విభేదాలు వచ్చాక ఇంకా కలిసి ఎలా ఉంటున్నారు? ఎందుకు ఉంటున్నారు?... ఇవన్నీ జవాబులేని ప్రశ్నలుగా నా మనస్సులో పరిభ్రమిస్తున్నాయి.

'మా నిర్ణయం అందరికీ ఆశ్చర్యకరంగానే ఉండొచ్చు. కానీ ఇదే మంచిదని మేం అభిప్రాయపడ్డాం! అభిప్రాయ భేదాలొచ్చి సరిపెట్టుకోలేనప్పుడు ఆ బంధాన్ని అలాగే ఉంచుకుని రోషాన్ని ద్వేషాన్ని రగుల్చుకుంటూ నిత్యం రభస చేసుకుంటూ కీచులాడుకోవటంకన్న ఇది మంచిదనుకున్నాం ఇద్దరమూను! ... ఏమంటారు?' అనడిగిందామె.

'అంటే!...' అని ఇంకా ఏదో అనబోతున్నాన్నేను.

నా అభిప్రాయాన్ని రమణారావు గుర్తించినట్టున్నాడు: 'అబ్బే! అటువంటిదేం లేదండీ! విడాకులు, ఆర్భాటం ఇలాంటివన్నీ అనవసరమైన తతంగాలు! అసలు మా కిష్టం లేదు.' అన్నాడు

'అందుకనే వాటి జోలికి మేం పోలేదండీ! అయినా పెళ్ళి లోకం కోసం గాని మనకోసం కాదు గదా?...మేం పెళ్ళి చేసుకున్నప్పుడెవరేనా సంతోషించారు గనకనా? ఈనాడు బాధ పడతారనుకోవటానికి?... అసలు ఆ రోజు మేం ఎవరి సంతోషం కోసమూ పెళ్ళి చేసుకోలేదు; అప్పుడు కావాలనుకున్నాం — పెళ్ళి చేసుకున్నాం; ఇప్పుడిక ఇద్దరికీ కుదరదనుకున్నాం — ఇలా నిర్ణయించుకున్నాం!...అంతే!' అంది ఆమె.

ఇన్నాళ్ళూ వీళ్ళిద్దరినీ నేను బాగా అర్థం చేసుకోగలిగాననుకున్నాను. అప్పుడది సరికాదని బుజువైంది. నాకు ఉత్సుకత ఎక్కువైంది. ఈనాడు వీళ్ళకి వచ్చిన అభిప్రాయ భేదాలేమిటి? వీళ్ళని వేరు చేస్తున్న పరిస్థితులేమిటి? ఇది ఎలా అడగాలో అర్థంకాక నేను ఊమక పడుతుంటే


రమణారావు మళ్ళీ మొదలుపెట్టాడు!

'మొదట్లో మా యిద్దరి అభిప్రాయాలూ బాగా కలిశాయి. ఇద్దరికీ ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించగల శక్తి ఉన్నదనుకున్నాం ... తీరా పెళ్ళి అయ్యాక చూస్తే మా యిద్దరికీ కూడా ఎవరి అభిప్రాయాలవల్ల వాళ్ళకి మక్కువ ఎక్కువగా ఉన్నట్టు గ్రహించగలిగాం. అంతేకాదు— ఎవరిమట్టుకు వాళ్ళకే తమ మాటే నెగ్గితీరాలన్న పట్టుదలా ఉంది. అలా జరక్కపోతే సహించలేని అసమర్థతా ఉంది. ఇద్దరిలో ఏ ఒక్కరికి సర్దుకుపోయే స్వభావం ఉన్నా ఫరవాలేకపోను. అది లేకపోవటంవల్ల సర్దుకుపోలేక పోయేవాళ్ళం. క్రమక్రమంగా మేం మానసికంగా దూరం కాజొచ్చాం. ఇది ఇలా జరగటానికి కారణం మా యిద్దరిలోనూ ఉన్న మంకుతనం, పట్టుదలా అని ఇద్దరకూ తెలుసును. కాని ఏం లాభం? వాటిని అదుపులో పెట్టుకోలేకపోయాం...' అన్నాడు రమణారావు.

రాజ్యం అందుకుంది: 'మరి అటువంటప్పుడు ఈ మానసిక వ్యథ తప్పాలంటే మాకై మేం ఏర్పాటు చేసుకున్న ఈ బంధాన్ని విడనాడాలని అనిపించింది. ఈ విషయంలో ఇద్దరకూ ఏకవాక్యత కుదిరింది. కూలంకషంగా చర్చించుకుని నిర్ణయించుకున్నాం...' అందామె.

అప్పుడు కొంచెం ధైర్యంచేసి నేను నోరు మెదిపాను. నాకు తెలుసు— నేను చెప్పినంతమాత్రాన వారిద్దరిలో ఏ ఒక్క మారరని. అయినా మానవప్రయత్నం 'కదా! అందుకే అన్నాను వాళ్ళత ద్దరు చెప్పిందీ బాగానే ఉందను' ఈ మాత్రం పేచీలు అభి లేని వాళ్ళసలు ఉండరు. కొన్ని అభిప్రాయాలు కలు కలవ్వు, అంతమాత్రం చే ఉండకూడదనుకుంటామా ఆలోచిస్తే మీ నిర్ణయా మార్చుకుంటారని నాకు నమ ఆలోచించగల శక్తి కూడా మీ దృక్పథాన్ని ఒకరు అర్థం ఇలాంటి నిర్ణయానికి మామూలు దంపతులంతా మరుక్షణంలోనే విడిపోవలసి అన్నాను.

రాజ్యంలోగాని, రమణారావులో ఇంచిన మార్పు రాక పోగా, 'మీ మాలో ప్రత్యేకతగా చెప్తున్నార వాలో ఒ లహీనత నిప్పి సో ఆలోచించటం అంతా ఇదవరకే అయిపోయింది. [illegible] కలిసే



## ఓ, యువకవీ!

స్వతంత్రమంటే
స్వాతంత్ర్యాన్ని అడిపోసుకోవటం కాదు,
సమమంటే
సు తిట్టిపోయ్యటం కాదు.
గీతాలతో
క్షవం.
ండి
మ శాంతి.
ర వదాలతో
కవి గుండెను గుచ్చకు.
వ్యమైన నీ ాలాన్ని
ంగా మార్చకు.
మక్కోౖశా వ ధాపోనీయకు
సామ్రాజ్య భావన.
డీ వత్సాల్య దురంతాలను
ంవ. జీవుల కడగండ్లను
కలం ద్వారా చిత్రించి
గించు కిరాతక హృదయాలను.
రిక నేత్రాలక కనవడే
సొమ్మ్ాపోల పాషాణ హృదయాలను,
వికృత స్వరూపాలలోని విపలాంతరంగాలను
నీ వింత, స్టైలిలో విప్పి చూపి
కదిలించు పాఠక హృదయాలను.
కవివైన నీవు మనిషిలోని
బలహీనతను మెచ్చుకున్నా,
మనిషిని మనిషిగా ప్రేమించాలి.
మానవత్వాన్ని విశ్వసించాలి,
నీలోని విప్లవ జ్వాలలు
వేయి, వాల్కలు సాచి
విశ్వాన్ని మండించటం కాదు నేను కోరేది,
నిశ్చల దీపశిఖలా
నీ కవిత జనతకు త్రోవ చూపాలి.
నీలోని కసివి, అసంతృప్తిని
పంచిపెట్టకు పాఠకలోకానికి.
నీ నవ్వులనే సాహితీ సుమాలుగా మార్చి
వెదజల్లు రసీ ప్రపంచంలోకి.
నీ ఆవేదననే మధురగాధగా మార్చి
మురిపించు ప్రజానీకాన్ని
వెలుగుతున్న క్రొవ్వొత్తిలా
నువ్వు ఆహుతైనా సరే
నీ వెలుగుతో అంధకారాన్ని తరిమివేయాలి.

— పరిమళా సోమేశ్వర్

## సమాంతర రేఖలు

నిర్ణయించుకున్నాం. ఒకరిమీద ఒకళ్ళం ఏ విధమైన ఒత్తిడి తేలేదుకూడా. అంతేకాదు— మాయిద్దరిలో ఏవళ్ళం మళ్ళా పెళ్ళి చేసుకోదలుచుకున్నా రెండవ వాళ్ళకి అభ్యంతరం లేదని కూడా స్పష్టంగా చెప్పు కున్నాం...అందుచేత ఇంక ఈ విషయాన్ని తిరగ తోడవలసిన అవసరం లేదు...' అని నిష్కర్షగా చెప్పింది రాజ్యం. పెళ్ళికి ముందు తండ్రికికూడా ఇలాగే చెప్పినవైనం గుర్తుకి వచ్చింది. ఇంక ఆ నిర్ణయానికి తిరుగులేదన్న మాట!

'అయితే మీకింకొక్క అనుమానం ఉండొచ్చు! ఎలాగూ విడిపోయిన వాళ్ళం మకాములు వేరే పెట్టుకోక ఈ కలిసి ఉండటమేమిటని? ఇది ఆత్మవంచన కాదా? అని అడిగినవాళ్ళుకూడా లేకపోలేదు. దానికి మా జవాబు ఒక్కటే! 'ఏం కలిసి ఉంటే తప్పా? విడిపోయి తీరాలా?' అన్న ప్రశ్నే!...' అంది రాజ్యం.

ఇది కేవలం వితండవాదంలాగ కనిపించింది నాకు. ఆ మాట నేను పైకి అనలేదు కాని ఆమె మాత్రం నా మనస్సులోని మాటకు జవాబు చెప్తోందా అన్నట్టు 'ఇదంతా మీకు వితండవాదంలాగ కనిపించవచ్చు. కాని కేవలం వాదంకోసం చెప్తున్నది కాదు. మేం యిద్దరం ఒకరి నొకరం ఆనాడూ అర్థం చేసుకున్నాం. ఇప్పుడూ అర్థం చేసుకుంటున్నాం. స్నేహితులుగా ఒకరి నొకరు గౌరవించుకోగలం! భార్యా భర్తలుగా కలిసి ఉండటానికి కావలసిన సహనశక్తి లేదు ఇద్దరిలోనూ. ఆ బంధం లేనప్పుడు స్నేహం చెడకుండా పూర్వంలాగే ఉండగలం!...' అందామె.

నేను ఆశ్చర్యంగా చూశాను. ఇదంతా ఏమిటో నా కర్థం కావటం లేదు. రమణారావు నా పరిస్థితిని గమనించి నట్టున్నాడు. ఆమె అభిప్రాయాన్ని వివరిస్తున్నట్టుగా 'అది కాదండీ! ఇద్దరు స్నేహితులు కలిసి ఉండటంలేదూ? —కొద్దిపాటి అభిప్రాయ భేదాలున్నాను?...అలాగే మేమూ స్నేహితులుగానే ఉంటున్నాము—తప్పా?...' అనడిగాడు.

రాజ్యం అందుకుని 'అయితే ఆయిద్దరూ పురుషులైనా, ఇద్దరూ స్త్రీలయినా అంతగా పేచీ ఉండదనుకుంటా! మా యిద్దరిలో ఒకరు పురుషుడూ, రెండోవ్యక్తి స్త్రీ అవటం వల్ల అంతా అంటారి దృష్టి పొడిచే ఉంది... ఏం మాయిద్దరిమధ్యా స్నేహం అనేది ఉండకూడదా? మేం స్నేహితులుగా ఉంటే తప్పా? మీరే చెప్పండి!...' అందామె.

'అబ్బే! తప్పేముందమ్మా!... అని అనకుండా ఉండలేకపోయాను.

'అయితే ఇంకొక్క అనుమానం ఉండొచ్చు. ఇలా ఉంటే క్రొత్త పేచీలు రావా?—అని... రావని మాకు నమ్మకముందండి! ఎందుకంటే ఇప్పుడు ఒకేచోట ఉన్నా ఎవరి ఖర్చులు వాళ్ళవే! వంటా వార్పూ కలిపి చేసుకున్నా ఎవరి వాటా ఖర్చు వాళ్ళే పెట్టుకుంటున్నాం! అపార్థాలకి అనవసరపు బాధలకి అవకాశం ఇవ్వటంలేదు... ఈ పద్ధతివల్ల మాకేం బాధ కలగటం లేదు; పైగా ఒకరి కొకరం ఆసరాగా ఉంటున్నాం...' అంది రాజ్యం.

'మీరు చెప్పిందంతా బాగానే ఉందనుకోండి!...కాని లోకం—' ఇంకా నేను వాక్యం పూర్తి చెయ్యనే లేదు. రాజ్యం వెంటనే జవాబిచ్చింది.

'ఎవరండీ లోకం అంటే? మేం పెళ్ళి చేసుకుందామనుకున్నప్పుడు ఈ లోకం అంతా ఒక్కటై వీల్లేదంది! ఇప్పుడు మేం విడిపోయామంటే వీల్లేదంటుంది— లోకానిది మాత్రం వితండవాదం కాదూ! మాకు ఈ లోకంతో ఏమిటి చెప్పండి! నాల్గు రోజులుపోతే ఈ లోకమే మళ్ళీ చేస్తున్న పని మంచిదంటుంది' అంది.

ఆమె చెప్పిందీ సబబుగానే తోచింది. నేనేం జవాబు చెప్పలేకపోయాను. అందుకని ఇంక వాళ్ళదగ్గర సెలవు పుచ్చుకుని బయల్దేరాను. వచ్చేస్తుంటే ఇద్దరూ అన్నారు: 'ఎప్పుడేనా వచ్చి వెడుతూండండి!... మీరైనా!...' అని.

'అలాగే'నన్నాను. కాని చిట్టచివరగా ఒక్కమాట అడక్కుండా ఉండలేకపోయాను.

'అప్పుడలా తొందరపడి పెళ్ళిచేసుకుని ఇప్పుడు అనవసరంగా ఇబ్బంది పడుతున్నారు'అన్నాను.

రమణారావు జవాబిచ్చాడీసారి 'అదేం లేదండీ! ఆనాడు కాని ఈనాడు కాని మేం తొందరపడ్డదేమీ లేదు. మరొకమాట!... మేం చేసుకున్నాం కనక ఈ పెళ్ళిమీద ఇన్ని వ్యాఖ్యలు కాని, ఈ పెళ్ళి పెద్దలే కుదిర్చినా కాని ఇలాగే జరిగేదని ఎందుకనుకోరు?...పెళ్ళి అప్పుడు కాహాలను


కున్నాం; పెళ్ళాడాం! ఇప్పుడు కుదరదను కున్నాం; ఇలా ఉండాలని నిర్ణయించు కున్నాం...ఇందులో ఇంక ఇబ్బందీ లేదు: విచారించవలసిందీ లేదు...' అన్నాడు.

'మీరు మమ్మల్నర్థం చేసుకోగలరని మీ కిదంతా వివరంగా చెప్పాం! తరుచు వస్తూ ఉండండి...!' అంది రాజ్యం చివరిసారిగా.

త్రోవలో నాకే సందేహం వచ్చింది.

'నాకు వాళ్ళు నిజంగా అర్థమయ్యారా ? నేను వాళ్ళని ఇప్పటికేనా సరిగా అర్థం చేసుకోగలనా?...' అని.

చూడగా చూడగా వాళ్ళిద్దరూ రెండు సమాంతరరేఖల్లాగ కనిపించారు— దూరాన ఎక్కడో కలిసినట్టు కనిపించినా వాస్తవానికి ఎక్కడా కలియని సమాంతరరేఖలు. ●




NAS-C-45-D